**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్**

**మరియు**

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ టి. అమర్ నాథ్ గౌడ్**

**ఫామిలీ కోర్ట్ అప్పీల్ నెం. 249/2009**

తీర్పు:(గౌరవనీయ న్యాయమూర్తి టి. అమర్ నాథ్ గౌడ్ ద్వారా)

న్యాయమూర్తి, కుటుంబ న్యాయస్థానం, వరంగల్ (సంక్షిప్తంగా, ట్రయల్ కోర్టు) వారు తేదీ.06-08-2009 న ఎఫ్. సి. ఓ. పి. నెం. 17/2006 లో జారీ చేసిన తీర్పు మరియు డిక్రీనీ సవాలు చేస్తూ ఈ ఫ్యామిలీ కోర్ట్ అప్పీలును భార్య దాఖలు చేసినది.

2. హిందూ మత ఆచార, వ్యవహారముల ప్రకారం తేదీ. 21.11.2004 న వరంగల్ లోని స్వర్ణ ప్యాలెస్ లో అప్పీలుదారు (భార్య) ప్రతివాది (భర్త) తో వివాహం జరిగింది.అప్పీలుదారు మరియు ప్రతివాది మధ్య విభేదాలు తలెత్తినందున, ప్రతివాది హిందూ వివాహ చట్టం, 1955 (సంక్షిప్తంగా, "చట్టం"), లోని సెక్షన్ 13 1 (i ఏ) ప్రకారం వారి వివాహాన్ని రద్దు చేస్తూ విడాకుల డిక్రీ మంజూరు చేయవలెనని ట్రయల్ కోర్టు లో ఎఫ్ .సి..ఓ.పి. నెం.17/2006 ని ప్రతివాది దాఖలు చేసేను.ట్రయల్ కోర్టు, రెండు వైపులా వాదనలు విన్న తరువాత మరియు వారి ముందు ఉంచిన విషయాలను పరిగణలోనికి తీసుకొని , "భార్య తనపై శారీరక మరియు మానసిక క్రూరత్వాన్ని కలిగించిందని భర్త స్థిరపరచినందునను మరియు 2005 సంవత్సరంలో భార్య భర్తను విడిచిపెట్టినందుననూ, అతనికి విడాకులకు అర్హుడని తీర్మానించిరి.ట్రయల్ కోర్టు ఈ విధముగా అభిప్రాయపడిరి. "శాశ్వత భరణం కోరుతూ చట్టం యొక్క సెక్షన్ 25 కింద భార్య ప్రత్యేక దరఖాస్తును దాఖలు చేయనప్పటికీ, ట్రయల్ కోర్టు,తాత్కాలిక పోషణ కొరకు ఆమె దరఖాస్తును పరిగణనలోకి తీసుకొని, భర్తకు రూ. 4,00,000/- (నాలుగు లక్షల రూపాయలు)శాశ్వత భరణము గా భార్యకు చెల్లించవలెనని భర్తను ఆదేశించినారు."

దీని ప్రకారం, అప్పీలుదారు మరియు ప్రతివాది వివాహాన్ని రద్దు చేస్తూ ట్రయల్ కోర్టు విడాకుల డిక్రీని మంజూరు చేసింది.

3. అప్పీలుదారు న్యాయవాది శ్రీ ఎస్. శ్రీధర్, ట్రయల్ కోర్టు, అప్పీలుదారు చేసిన క్రూరత్వాన్ని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు లేకపోయిననూ, ట్రయల్ కోర్టు విడాకుల డిక్రీని మంజూరు చేసిరని వెల్లడించెను.శాశ్వత భరణం గూర్చి తీర్మానించునప్పుడు, ట్రయల్ కోర్టు ప్రతివాది యొక్క ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవలసి ఉంది.ప్రతివాది అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నట్లు అంగీకరించినప్పటికీ, ట్రయల్ కోర్ట్ స్వయంగా, శాశ్వత భరణం కోసం రూ. 4,00,000/- అతి తక్కువ మొత్తాన్ని ఎలాంటి దరఖాస్తును అప్పీలుదారు దాఖలు చేయకుండానే చట్టం లోని విభాగము 25 కింద మంజూరుచేసినది.

4. ప్రతివాది అమెరికాలో పనిచేస్తున్నప్పటికీ, అతనికి తగినంత ఆదాయము లేదని అందువలన ప్రతివాది పెద్ద మొత్తములో శాశ్వత భరణము చెల్లించే స్థితిలో లేరని ప్రతివాది తరపు న్యాయవాది శ్రీమతి జె. విజయలక్ష్మి మనవి చేసిరి.చట్టంలోని విభాగము 25 కింద అప్పీలుదారు ఎటువంటి పిటిషన్ దాఖలు చేయనప్పటికీ, అప్పీలుదారు యొక్క దరఖాస్తును చట్టంలోని విభాగము 25 కింద దాఖలు చేసినట్లుగా పరిగణించి, శాశ్వత భరణం ఇవ్వడంలో ట్రయల్ కోర్టు సమంజసమైన చర్య అని శ్రీమతి విజయలక్ష్మి తన వాదనను సమర్పించారు.మరియు శాశ్వత భరణం మొత్తాన్ని పెంచడానికి,అప్పీలుదారునికి ఎటువంటి ఉపశమనమును మంజూరు చేయబడదని ప్రతివాది తరపు న్యాయవాది వాదించెను.

5. వివాదాస్పద తీర్పును పరిశీలించినపుడు, శాశ్వత భరణం మంజూరుకు సంబంధించి చట్టంలోని విభాగము 25 కింద ఎటువంటి దరఖాస్తును దాఖలు చేయనప్పటికీ, ట్రయల్ కోర్టు, మధ్యంతర భృతి కోరకు అప్పీలుదారు దాఖలు చేసిన దరఖాస్తును శాశ్వత భరణం కొరకు దాఖలు చేసినట్లుగా పరిగణించి అప్పీలుదారునికి రూ. 4,00,000/-.శాశ్వత భరణముగా చెల్లించవలెనని ప్రతివాదిని అద్దేశించిరనియు తెలియచేయుచున్నది.ప్రతివాది అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నప్పటికీ, తగినంత ఆదాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, ట్రయల్ కోర్టు శాశ్వత భరణం క్రింద అతి తక్కువ మొత్తాన్ని మంజూరు చేసిరని అప్పీలుదారు యొక్క ప్రధాన ఆవేదన.

6. కొంతసేపు వాదనలు కొనసాగిన తరువాత, విడాకుల మంజూరుకు సంబంధించి విడాకుల డిక్రీని మంజూరుచేయుటకు సంబంధించి అప్పీలుదారు మరియు ప్రతివాదికి ఎటువంటి భాధ లేదని ఇరుపక్షాల న్యాయవాదులు అంగీకరించారు, కాని అప్పీలుదారు యొక్క మనోవేదన శాశ్వత భరణం విషయంలో మాత్రమే అని అంగీకరించిరి.శాశ్వత భరణం మంజూరు చేసే విషయంలో వివాదాస్పద తీర్పును కొట్టివేస్తూ తగిన ఉత్తర్వులను జారీచేయగలరని వారు అంగీకరించారు.

7. పరిస్థితులలో, తేదీ.06.08.2009 న ఎఫ్. సి. ఓ. పి. నెం. 17/2006 లో, వరంగల్ లోని ఫ్యామిలీ కోర్ట్ న్యాయమూర్తి వారు మంజూరు చేసిన శాశ్వత భరణము మంజూరుకు మాత్రమే, తీర్పును కొట్టివేయుటకు ఉత్తర్వుల నొసగిరి మరియు శాశ్వత భరణం గూర్చి తాజాగా తీర్మానించుటకు ఈ కేసును ట్రయల్ కోర్టుకు తిప్పి పంపడమైనది.అట్టి తీర్మానమును చట్ట ప్రకారము చేయుటకును, ఇరు పక్షాల వారికి సహేతుకమైన అవకాశమును కల్పించవలెనని ట్రయల్ కోర్టు వారిని కోరిరి.అప్పీలుదారు మరియు ప్రతివాది తమ సాక్ష్యాలను, రుజువులను ట్రయల్ కోర్టు లో ప్రవేశ పెట్టుటకు స్వేచ్ఛ కలిగి ఉన్నారు.

ఈ ప్రక్రియను తేదీ.31-12-2019 లోగా పూర్తి చేయవలెను. ట్రయల్ కోర్టు వారి వివాదాస్పద తీర్పు మరియు డిక్రీ లోని మిగతా భాగము యధావిధిగా నుండును.

8. దీని ప్రకారం, ఫ్యామిలీ కోర్ట్ అప్పీలును పాక్షికముగా అనుమతించబడమైనది.పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏవైనా ఉంటే అవి కూడా కొట్టివేయబడతాయి.

ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వులు లేవు.

**శ్రీ రాఘవేంద్ర సింగ్ చౌహాన్ న్యాయమూర్తి**

**టి. అమర్ నాథ్ గౌడ్, న్యాయమూర్తి**

**తేదీ: 13.02.2019**